

సమావేశంలో మాట్లాడుతున్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

గవర్నర్ అధ్యక్షతన 'స్పిక్ మాకే' సలహామండలి సమావేశం

హైదరాబాద్, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): స్పిక్ మాకే (సొసైటీ ఫర్ ది ప్రమోషన్ ఇండియన్ క్లాసికల్ మ్యూజిక్ అండ్ కల్చర్ యమాంగెస్ట్ యూత్) 10వ అంతర్జాతీయ సదస్సు నిమిత్తం.. సలహామండలి సమావేశం శనివారం రాజ్‌భవన్‌లో నిర్వహించారు. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సలహామండలి సభ్యులతో పాటు కళలు, సంస్కృతులు, విద్య, పరిపాలన రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.



సేవా కార్యక్రమాల బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న డిప్యూటీ సీఎం, తదితరులు

మాది పీపుల్స్ ఫ్రెండ్లీ ప్రభుత్వం: డిప్యూటీ సీఎం భట్టి

రాజేంద్రనగర్, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ నగరాభివృద్ధికి బడ్జెట్‌లో రూ.10 వేల కోట్లు కేటాయించామని, రాష్ట్రంలో క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తికి కొత్త విద్యుత్ పాలసీని ప్రభుత్వం త్వరలో తీసుకురాబోతుందని డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క పేర్కొన్నారు. తమది పీపుల్స్ ఫ్రెండ్లీ ప్రభుత్వమని ఆయన అన్నారు. శనివారం నగర శివారులోని గగన్‌పహాడ్‌లోని సిటాడెల్ కన్వెన్షన్‌లో జరిగిన 30వ అంతర్జాతీయ సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మహవీర్ సేవా కార్యక్రమాల పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. సామాజిక పరివర్తన కోసం ఎటువంటి లాభాపేక్ష లేకుండా మహవీర్ జైన్ సంస్థ పనిచేయడం అభినందనీయమన్నారు. తెలంగాణలో ప్రజాప్రభుత్వం మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో ప్రతి సంవత్సరం రూ.20 వేల కోట్ల వడ్డీలేని రుణాలు అందిస్తున్నామన్నారు. ఉచితంగా నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం ఏడాదికి రూ.5 వేల కోట్లు ఖర్చు చేస్తుందని తెలిపారు. ఢిల్లీలో విపరీతమైన కాలుష్యం నేపథ్యంలో ఆ ఇబ్బందులు నగరంలో తలెత్తకుండా క్లీన్ అండ్ గ్రీన్ సిటీగా హైదరాబాద్‌ను అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఇందులో భాగంగా కాలుష్య కారకమైన పరిశ్రమలను నగరం నుంచి ఔటర్ రింగు రోడ్డు బయటకు తరలిస్తున్నట్లు తెలిపారు.



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి

కొత్త ఏడాదిలో ఉత్సాహంగా విధులు నిర్వహించాలి

- సీపీ అవినాష్ మహంతి

హైదరాబాద్ సిటీ, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): కొత్త ఏడాదిలో అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది రెట్టించిన ఉత్సాహంతో సమర్థవంతంగా విధులు నిర్వహించి పనిచేయాలని సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి సూచించారు. గచ్చిబౌలి కమిషనరేట్‌లో శనివారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాల్గొని అధికారులు, సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. కొత్త ఏడాదిలో నిర్ణయించుకున్న లక్ష్యాలను సాధించేందుకు అందరూ కలిసి పనిచేయాలన్నారు. జాయింట్ సీపీ ట్రాఫిక్ జోయల్ డేవిస్ మాట్లాడుతూ.. ట్రాఫిక్ ఎక్కువగా ఉండే ఐటీ కారిడార్‌లో పరిమిత సిబ్బందితో ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తున్నామని, రోడ్ల విస్తరణతో రవాణా వ్యవస్థ కొంత మెరుగుపడుతుందన్నారు. ఈ సందర్భంగా ఆయా విభాగాల డీసీపీలు తమ పరిధిలో చేపట్టిన కార్యక్రమాల గురించి వివరించారు. కార్యక్రమంలో కమిషనరేట్ పరిధిలోని డీసీపీలు, ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్‌లు పాల్గొన్నారు.

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలపై సర్కార్ సానుకూలం

- మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి


హైదరాబాద్, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): జర్నలిస్టులకు ఇళ్లు, ఇళ్ల స్థలాలు కేటాయించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా ఉందని రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. జవహర్‌లాల్‌నెహ్రూ హౌసింగ్ సొసైటీ జర్నలిస్టుల స్థలాల కేటాయింపులపై సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో అర్హులైన జర్నలిస్టులకు ఇళ్లు, ఇళ్ల స్థలాలపై ఉన్నతస్థాయిలో చర్చించి నిర్ణ యం తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి జర్నలిస్టులకు ఇళ్లు, ఇళ్ల స్థలాల కేటాయింపులో ఎలాంటి విధానాన్ని అనుసరించాలో చర్చలు జరుపుతున్నట్టు పేర్కొన్నారు. త్వరలో ప్రభుత్వం నుంచి సానుకూల నిర్ణయం వెలువడుతుందని ఆశిస్తున్నట్టు తెలిపారు. శనివారం ప్రెస్‌క్లబ్‌లో టీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో జరిగిన తెలంగాణ వీడియో జర్నలిస్ట్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు అనే వ్యత్యాసం లేకుండా అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ జారీ చేయాలని ప్రభుత్వానికి నివేది అందించినట్టు తెలిపారు. కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరహత్‌అలీ, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి రాములు, తెలంగాణ వీడియో జర్నలిస్టుల సంఘం అధ్యక్షుడు నాగరాజు, ప్రధాన కార్యదర్శి హరీష్, యాదగిరి, శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.



నందగిరిహిల్స్ పార్కు విషయంపై ఇరుపక్షాలతో మాట్లాడుతున్న హైడ్రా కమిషనర్ రంగనాథ్

నందగిరి హిల్స్ పార్కు గురించి సమావేశం

బంజారాహిల్స్, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): నందగిరిహిల్స్ బస్తీలోని హౌసింగ్ పార్కు విషయం గురించి హైడ్రా కమిషనర్ సమావేశం నిర్వహించారు. శనివారం గురుబ్రహ్మనగర్ బుద్ధభవన్ హాల్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకులతో చర్చించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మామిడి నర్సింగరావు, బస్తీ కమిటీ సభ్యులు గోపాల్‌నాయక్, రాంచందర్, రవినాయక్, మోహన్‌నాయక్, నందగిరి సొసైటీ సభ్యులు బసవరాజ్, ఎంఎం రెడ్డి పాల్గొని తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఇరుపక్షాల అభిప్రాయాలు తెలుసుకుని, వారి నుంచి ధ్రువపత్రాలు తీసుకున్న అనంతరం హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఇక్కడ ఉన్న 2 ఎకరాల స్థలంలోని 272 ఇళ్లు, ఫెన్సింగ్ పార్కు ప్రాంతాలను కాపాడేందుకు నివేదిక తయారుచేసి ప్రభుత్వానికి పంపుతానని హామీ ఇచ్చారు.



కేసీఆర్‌తో బీఆర్ఎస్ నాయకులు

'అందరికీ అమ్మ' పుస్తకాన్ని ఆవిష్కరించిన కేసీఆర్

హైదరాబాద్, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ జూలూరు గౌరీశంకర్ తెలంగాణ తల్లిపై రాసిన 'అందరికీ అమ్మ' పుస్తకాన్ని బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆవిష్కరించారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని పలువురు బీఆర్ఎస్ మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు శనివారం కేసీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. కేసీఆర్‌ను కలిసిన వారిలో మాజీ మంత్రులు జగదీశ్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, ఎమ్మెల్సీలు తాతా మధు, ఎంసీ కోటిరెడ్డితో పాటు పలువురు జడ్పీ చైర్మన్లు ఉన్నారు.

నత్తనడకన పనులు

- నిత్యం ట్రాఫిక్ జామ్, గంటల తరబడి రోడ్లపైనే..
- ప్రధాన రహదారులపై కొనసాగుతున్న పనులు
- ఇబ్బంది పడుతున్న వాహనదారులు



నత్తనడక కొనసాగుతున్న బీహెచ్‌ఈఎల్ చౌరస్తాలోని ఫ్లైఓవర్

మియాపూర్, జనవరి 4(ఆంధ్రజ్యోతి): చందానగర్ బీహెచ్‌ఈఎల్ చౌరస్తాలో ఏడాది కాలంగా ప్రధాన రహదారిపై అభివృ ద్ధి పనులు కొనసాగుతున్నాయి. రద్దీగా ఉండే ప్రధాన రహదారిపై నత్తనడకగా కొనసాగుతున్న పనులవల్ల నిత్యం ట్రాఫిక్ జామ్ అవుతోంది. వాహనాలను దారి మళ్లించడానికి కూడా ప్రత్యామ్నాయ మార్గాలు లేకపోవడంతో వాహనదారులు, కాలనీల వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదురుకొంటున్నారు.

ప్రధానంగా చందానగర్ బీహెచ్‌ఈఎల్ చౌరస్తాలో ఏడాది కాలం కొనసాగుతున్న ఫ్లైఓవర్ పనుల జాప్యంతో ట్రాఫిక్ జామ్ అవుతోంది. 5 నిమిషాల ప్రయాణానికి 30 నిమిషాలు పడుతోంది. ప్రధానంగా బీహెచ్‌ఈఎల్ చౌరస్తా నుంచి అశోక్‌నగర్‌కు వెళ్లే మలుపులో 20 నిమిషాలకు పైగా వాహనాలు నిలిచిపోతున్నాయి. మరోపక్క లింగంపల్లి చౌరస్తాకు, బీహెచ్‌ఈఎల్ చౌరస్తాకు మధ్య ఉన్న దూ రం కేవలం 500మీటర్లు కావడంతో రెండు వైపులా ట్రాఫిక్ సమస్య ఏర్పడుతోంది. ఉదయం, రాత్రి వేళ్లలో రోడ్ల పొడువునా వాహనాలే కనిపిస్తాయి. మరోపక్క మియాపూర్ ఆల్విన్‌చౌరస్తా బజాజ్ షోరూం నుంచి మదీనగూడ దీప్తిశ్రీనగర్ వరకు మంజీర పైపులైన్ పనులు నత్తనడకన సాగుతున్నాయి. దీంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలుగుతోంది. ఇది 9వ నెంబర్ ముంబాయ్ జాతీయ రహదారి కావడం కూడా వాహనాల సంఖ్య ఎక్కువే ఉంటుంది. మియాపూర్ ఆల్విన్, బొల్లారం చౌరస్తాలో రోడ్డుకు నాలుగు వైపుల వాహనాలు వస్తుంటాయి. జాతీయ రహదారికి ప్రత్యామ్నాయంగా ట్రాఫిక్ సమస్యను తగ్గించేందుకు చందానగర్ హుడాకాలనీ నుంచి హఫీజ్‌పేట ఫ్లైఓవర్ వరకు చేపట్టిన రోడ్డు పనులు ఏడాది కాలంగా కొనసాగుతూనే ఉన్నాయి. ఈప్రాంతంలో కంకర, మట్టికుప్పలు, రాళ్లతో ప్రమాదకరంగా మారిం ది. ఈ ప్రాంతంలో ట్రాఫిక్ సమస్య జఠిలంగా మారింది. వాహనాల రాకపోకలు సాగించే ప్రాంతంలో అభివృద్ధి పనులు వేగంగా చేపట్టకపోవడంతో పాటు ట్రాఫిక్ మళ్లింపు మార్గాలను చూపించాల్సిన అధికారులు విఫలమవుతున్నారు. అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని వాహనదారులు, స్థానికులు కోరుతున్నారు.



మంజీర రోడ్డులో జరుగుతున్న రోడ్డు పనులు

గంటల తరబడి రోడ్లపైనే..



బీహెచ్‌ఈఎల్ చౌరస్తాలోని ఫ్లైఓవర్ పనులు, మంజీర రోడ్డు పనులు ఏడాది కాలంగా నత్తనడకన కొనసాగుతుండడంతో గంటల తరబడి వాహనాలు రోడ్లపై నిలిచిపోతున్నాయి. పలు చౌరస్తా కూడళ్లలో ట్రాఫిక్ మరీ ఎక్కువగా ఉంటోంది. దీంతో సకాలంలో కార్యాలయాలకు వెళ్లలేకపోతున్నాం. ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా మట్టికుప్పలు వేయడంతో పాటు ప్రత్యామ్నాయ మార్గాలు చూపాలి. అభివృద్ధి పనులు త్వరగా పూర్తిచేయాలి.

\- కైలే రాజేష్, ఉపాధ్యాయుడు

ప్రభుత్వ పాఠశాలల్లో 100 శాతం ఉత్తీర్ణతపై దృష్టి

- కూకట్‌పల్లి మండల పరిధిలో హాజరుకానున్న 8,155 విద్యార్థులు
- కూకట్‌పల్లి మండల విద్యాధికారి కిషన్

కూకట్‌పల్లి, జనవరి 4(ఆంధ్రజ్యోతి): కూకట్‌పపల్లి మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల 100 శాతం ఉత్తీర్ణత కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని కూకట్‌పల్లి మండల విద్యాధికారి కిషన్ తెలిపారు. కూకట్‌పల్లి మండల పరిధిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల కూకట్‌పల్లిలో 181 మంది, మూసాపేట పరిధిలోని జెడ్పీహెచ్‌ఎస్ 80, జెడ్పీహెచ్‌ఎస్ (జీ) 179 మంది, శంషిగూడ జెడ్పీహెచ్‌ఎస్‌లో 185, ఆర్పీకాలనీ జగద్గిరిగుట్ట 141మంది, హైదర్‌నగర్‌లో జెడ్పీలో 95, ఎల్లమ్మబండ జెడ్పీలో 82 మంది మొత్తం 943 మంది మొత్తం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు పది పరీక్షలకు సిద్ధమైనారు. 107 ప్రైవేట్ పాఠశాలలో మొత్తం 7,212 విద్యార్థులు హాజరుకానున్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల ఉత్తీర్ణతకు ప్రత్యేక చర్య ల్లో భాగంగా 2024 సెప్టెంబర్ నుంచే ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. విద్యాశాఖ ఆదేశాల మేరకు మెరుగైన ఫలితాల కోసం 40రోజులు ఉదయం గంట, సాయంత్రం గంట ప్రత్యేక బోధన చేస్తున్నారు. కొన్ని పాఠశాలలో స్వచ్ఛంద సంస్థల సహకారంతో విద్యార్థులు స్నాక్స్ అందిస్తున్నట్టు తెలిపారు. మెరుగైన ఫలితాలు సాధించడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్టు తెలిపారు. 2025 మార్చి 21 నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు పరీక్షలు నిర్వహించనున్నట్టు తెలిపారు.

ప్రభుత్వ స్థలంలో పార్కు చేసిన వాహనాలకు చలానా



పార్కు చేసిన వాహనాలకు చలానాలు విధిస్తున్న పోలీసులు

హైదర్‌నగర్, జనవరి 4(ఆంధ్రజ్యోతి): బస్టాప్ స్థలంలో అక్రమ పార్కింగ్ పేరుతో 'ఆంధ్రజ్యోతి'లో శనివారం ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. కూకట్‌పల్లి మండల రెవెన్యూ అధికారులు, జీడిమెట్ల ట్రాఫిక్ పోలీసులు చర్యలు తీసుకున్నారు. ఆల్విన్‌కాలనీ లాస్ట్ బస్టాప్ వద్ద ఉన్న ప్రభుత్వ స్థలంలో అక్రమంగా పార్కింగ్ చేసిన వాహనాలకు చలానాలు విధించారు. ప్రతిరోజూ ఇక్కడ పర్యటించి పార్కింగ్ చేసిన వాహనాలకు చలానాలు విధిస్తామని ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. స్థలంకు చెందిన రికార్డులు పరిశీలించి చర్యలు తీసుకుంటామని కూకట్‌పల్లి రెవెన్యూ అధికారులు తెలిపారు. 'ఆంధ్రజ్యోతి' కథనంపై స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు.

హోంగార్డుల సమస్యలు పరిష్కరించాలి



మనోహర్‌రెడ్డికి శుభాకాంక్షలు చెబుతున్న హోంగార్డుల సంఘం నాయకులు

హైదర్‌నగర్, జనవరి 4(ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర హోంగార్డుల సమస్యలపై తాండూరు శాసనసభ్యుడు, తెలంగాణ రాష్ట్ర హోంగార్డ్ సంఘం చైర్మన్ బుయ్యని మనోహర్‌రెడ్డికి తెలంగాణ రాష్ట్ర హోంగార్డ్ సంఘం అధ్యక్షుడు పుప్పాల అశోక్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా హోంగార్డుల సమస్యల పరిష్కరించాలని కోరారు. దీనికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి త్వరలో సమస్యలను సీఎం దృష్టి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో హోంగార్డుల రాష్ట్ర ఉపాధ్యక్షుడు హనుమంత్‌రెడ్డి, హైదరాబాద్ సిటీ అధ్యక్షుడు ఏడుకొండలు, బి.గోపాల్, మన్మదరావు, నర్సింగ్‌రావు, వెంకట్‌రెడ్డి, జిల్లాల అధ్యక్షులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

బాలుడికి ఆర్థికసాయం

మియాపూర్, జనవరి 4(ఆంధ్రజ్యోతి): మియాపూర్‌కు చెందిన నాలుగేళ్ల వయస్సులో ఉన్న బాలుడు ఆటిజంతో బాధపడుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న మియాపూర్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు బిఎస్ఎన్ కిరణ్‌యాదవ్ బాలుడి చికిత్స కోసం శనివారం రూ.20వేల ఆర్థికసాయం అందజేశారు. ఆయనకు బాలుడి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

అంతర్గత రహదారులను ఓపెన్ చేయించండి



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న కేపీహెచ్‌బీ వాసులు

కేపీహెచ్‌బీకాలనీ, జనవరి 4(ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీ రోడ్డు నంబర్ 5, 6 ప్రాంతాల్లో నివాసం ఉంటున్న వారికి జాతీయ రహదారి లేదా సర్వీస్ రోడ్డులో రాకపోకలకు అవకాశం కల్పించాలని కేపీహెచ్‌బీ ఫేజ్ 1, 2 వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును కలిసి వినతిపత్రం అందజేశారు. రోడ్డు నంబర్ 1 నుంచి 4 రోడ్ల వరకు నేరుగా రాకపోకలు ఉండగా.. మేము ఏం పాపం చేశామని, మాకు అంబులెన్స్‌లు, స్కూల్, కాలేజ్ బస్సులు, వాటర్ ట్యాంక్‌లు కూడా రాకపోకలకు లేకుండా ట్రాఫిక్ పోలీసులు సర్వీసు రోడ్డును మూసేశారన్నారు. మీరు జోక్యం చేసుకొని మలబార్ గోల్డ్ వద్ద నేరుగా జాతీయ రహదారి లేదా రెమెడీ హాస్పిటల్ నుంచి సర్వీసు రోడ్డు ద్వారా రాకపోకలకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో శ్రీకాంత్‌రెడ్డి, రాజిరెడ్డి, నాగేశ్వరరావు, సాంబయ్య, నర్సింహారెడ్డి, రంగమోహన్, రామకృష్ణారెడ్డి, అనిల్, జయశంకర్, రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక పాఠశాలలకు విద్యావలంటీర్లు



విద్యావలంటీర్‌కు చెక్కు అందజేస్తున్న నర్వ పవన్

కేపీహెచ్‌బీకాలనీ, జనవరి 4(ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీ మూడోఫేజ్‌లోని భువన విజయం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, నాలుగోఫేజ్‌లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలకు మధుకర స్మారక సేవా సమితి ఆధ్వర్యంలో ఇద్దరు మహిళా విద్యా వలంటీర్లను నియమించారు. ఈ మేరకు నెల జీతాన్ని శనివారం టీచర్లకు చెక్కు రూపంలో అందజేసినట్టు ఆ సంస్థ వలంటీర్ నర్వ పవన్ తెలిపారు. అందరూ చదువు కోవాలి.. అందరూ ఎదగాలనే లక్ష్యంతో పనిచేస్తున్నట్టు పేర్కొన్నారు. ప్రభుత్వాలతో పాటు స్వచ్ఛంద సంస్థలు ముందుకొచ్చి పేద పిల్లల చదువుకు ఆటంకం కలగకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో తోట రమేష్, విట్టల్ తదితరులు పాల్గొన్నారు.

పోక్సో కేసులో నిందితుడికి శిక్ష

హైదర్‌నగర్, జనవరి 4(ఆంధ్రజ్యోతి): బాలికపై అత్యాచారం చేసిన కేసులో నిందితుడికి కూకట్‌పల్లి న్యాయస్థానం యావజ్జీవ కారాగార శిక్ష విధించింది. కేపీహెచ్‌బీ ఎస్సై శ్రీలతరెడ్డి తెలిపిన వివరాలప్రకారం.. 2016లో గుంటూరుకు చెందిన కొరపాటి వెంకటక్రాంతి రాజు(32) కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఓ బాలికపై అత్యాచారానికి పాల్పడ్డాడు. కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడిని అరెస్టు చేశారు. కేపీహెచ్‌బీ పోలీసులు నేరం రుజువు చేయడంతో ఈకేసులో శుక్రవారం కూకట్‌పల్లి కోర్టు నిందితుడికి రూ.10వేల జరిమానా, యావజ్జీవ కారాగార శిక్షవిధిస్తూ జడ్జి విక్రమ్ తీర్పు ఇచ్చారు.

కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ

మియాపూర్, జనవరి 4(ఆంధ్రజ్యోతి): కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను పేద కుటుంబానికి చెందిన యువతులు వివాహానికి ఎంతో ఉపయోగంగా ఉంటుందని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. శనివారం మియాపూర్‌లోని తన క్యాంపు కార్యాలయంలో కార్పొరేటర్లతో కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన 203 మంది షాదీముబారక్, కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు రూ. 2,03,23,548 చెక్కులు రూపంలో అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 203 మంది లబ్ధిదారులకు చెక్కులు అందజేయడం సంతోషంగా ఉందన్నారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని, సీఎం రేవంత్‌రెడ్డి పేదల పక్షపాతి అని, పేదింటి ఆడబిడ్డలకు పెద్దన్నగా అండగా నిలుస్తున్నారని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు ఉప్పలపాటి శ్రీకాంత్, మంజులరెడ్డి, ఆర్‌వి శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ అశోక్‌గౌడ్, నాయకులు రఘునాథ్‌రెడ్డి, రాజుయాదవ్, బాలింగ్ గౌతమ్‌గౌడ్, శ్రీనివాస్‌యాదవ్, అన్వర్ షరీఫ్, ప్రసాద్, మంత్రిప్రగడ సత్యనారాయణ, చాంద్ పాషా, ప్రతాపరెడ్డి, నరేందర్‌రెడ్డి, తిరుపతి, రజనికాంత్, పవన్, ఫక్రుద్దీన్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.



చెక్కులు అందుకున్న లబ్ధిదారులతో ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్లు శ్రీకాంత్, మంజులరెడ్డి

ఏబీఎన్-ఆంధ్రజ్యోతి ఆధ్వర్యంలో నేడు ముత్యాల ముగ్గుల పోటీలు

- కేపీహెచ్‌బీ ఏడోఫేజ్ జీహెచ్‌ఎంసీ గ్రౌండ్‌లో నిర్వాహణ

కేపీహెచ్‌బీకాలనీ, జనవరి 4(ఆంధ్రజ్యోతి): సంక్రాంతి పర్వదినం పురస్కరించుకొని ఏబీఎన్-ఆంధ్రజ్యోతి ఆధ్వర్యంలో ఆదివారం ముత్యాల ముగ్గుల పోటీలు నిర్వహిస్తోంది. భావితరాలకు ముగ్గులను పరిచయం చేయాలన్న ఉద్దేశ్యంతో కేపీహెచ్‌బీ ఏడోఫేజ్ జీహెచ్‌ఎంసీ గ్రౌండ్‌లో ఆదివారం ఉద యం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పోటీలు ఉంటా యి. 18 సంవత్సరాలు పైబడిన ఆసక్తిగల యువతులు, మహిళలు పాల్గొనవచ్చు. ముగ్గు వేయాలనుకుంటున్న వారు అందుకు కావాల్సిన ముగ్గులు, రంగులు, గొబ్బెమ్మలు తదితర సామగ్రిని తెచ్చుకోవాలి. ఉదయం 9గంటల నుంచి పేర్లు నమోదు కార్యక్రమం ఉంటుంది. విజేతలకు ప్రథమ బహుమతి రూ. 6 వేలు, ద్వితీయ బహుమతి రూ. 4 వేలు, తృతీయ బహుమతి రూ.3 వేల చొప్పున నగదుతో పాటు ముగ్గు వేసిన ప్రతి ఒక్కరికీ ప్రోత్సాహక బహుమతులు ఉంటాయి. మరిన్ని వివరాలకు 9985411022, 9700637537లో సంప్రదించవచ్చు.

అశ్వీత సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో 'హార్ట్‌ఫుల్ నెస్ రిలాక్సేషన్'

హైదరాబాద్ సిటీ, జనవరి 4(ఆంధ్రజ్యోతి): అశ్వీత సీనియర్ సిటిజన్స్ కార్యకర్తలు ఆదిలక్ష్మి, విజయవిఠల్ ఆధ్వర్యంలో 'హార్ట్‌ఫుల్‌నెస్ రిలాక్సేషన్' కార్యక్రమం మహేంద్ర అశ్వీత లైఫ్‌స్పేసెస్, హఫీజ్‌పేట, కేపీహెచ్‌బీ 13వ ఫేజ్ నిర్వహిస్తునట్టు అస్కా అసోషియేషన్ అధ్యక్షుడు ఎన్.పాపారావు తెలిపారు. శ్రీరామ చంద్రమిషన్ హార్ట్‌ఫుల్ నెస్ ఇన్స్టిట్యూట్ వలంటీర్లతో మెడిటేషన్, నిర్మలీకరణ, అంతరంగంతో అనుసంధానం అనే అంశాలపై చర్చా కార్యక్రమాలు నిర్వహిస్తునట్టు తెలిపారు. మూడురోజుల పాటు జరిగే ఈకార్యక్రమం శనివారం ప్రారంభం అవ్వగా సీనియర్ కార్యకర్త ముఖ్యవక్తగా ధ్యానం విధానం, శ్రీ రామచంద్ర మిషన్ కార్యక్రమాలపై వివరించారు. ఆది, సోమవారం నిర్వహించే శిక్షణ తరగతుల్లో ఆసక్తిగల వారు పాల్గొనాలని, ధ్యాన కార్యక్రమం నిరంతర ప్రక్రియగా కొనసాగించేందుకు తీర్మానించినట్టు తెలిపారు. కార్యక్రమంలో అస్కా కార్యదర్శి పి.శ్రీనివాసుల రెడ్డి, అస్కా పూర్వ అధ్యక్షుడు ఏవీ శేషగిరిరావు పాల్గొన్నారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, జనవరి 4(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో కిలో కూరగాయల ధరలు ఇలా ఉన్నాయి. టమోట రూ.13, వంకాయ రూ.23, బెండకాయ రూ.40, పచ్చిమిర్చి రూ.40, బజ్జి మిర్చి రూ.23, కాకరకాయ రూ.35, బీరకాయ రూ.48, క్యాబేజీ రూ.11, బీన్స్ రూ.40, క్యారెట్ రూ.35, గోబి పువ్వు రూ.25, దొండకాయ రూ.45, చిక్కుడు కాయ రూ.40, గోరు చిక్కుడు రూ.28, బీట్‌రూట్ రూ.33, క్యాప్సికం రూ.50, ఆలుగడ్డ రూ.25, కీర రూ.18, దోసకాయ రూ.25, సొరకాయ రూ.20, పొట్లకాయ రూ.18, కంద రూ.55, ఉల్లిపొరక రూ.35, ఉల్లిగడ్డ రూ.39, మామిడి కాయ రూ.15-20, అరటికాయ రూ.8-9, చామగడ్డ రూ.35, ముల్లంగి రూ.4-5, చిలగడ దుంప రూ.28, గుమ్మడికాయ రూ.30, నిమ్మకాయలు రూ.30-40, మునగకాయలు రూ.10-12, బొప్పాయి రూ.40, పుట్టగొడుగులు రూ.40, ఎండు మిర్చి రూ.200, అల్లం రూ.100, వెల్లుల్లి రూ.360, చింతపండు రూ.140, పండు మిర్చి రూ.80, ఉసిరి రూ.50, కరివేపాకు రూ.100, పర్వల్ రూ.55, పల్లికాయ రూ.60, లోబా రూ.30, ఆ కాకరకాయ రూ.60. పైన పేర్కొన్న ధరలు ఆదివారం ఉదయం 9.30 వరకు అందుబాటులో ఉంటాయి.

ఇందిరమ్మ ఇళ్ల సర్వేను సమీక్షించిన రమేష్



స్థానికులతో మాట్లాడుతున్న బండి రమేష్

బాలనగర్, జనవరి 4(ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ ఇళ్ల సర్వేను కాంగ్రెస్ పార్టీ కూకట్‌పల్లి ఇన్‌చార్జి బండి రమేష్ శనివారం సమీక్షించారు. బోయినపల్లి డివిజన్ అబ్రహార్ నగర్‌లో ఆయన స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి సర్వే జరుగుతున్న తీరుపై స్థానికులను అడిగి తెలుసుకున్నారు. అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లు కేటాయించడం జరుగుతుందని, ఎవ్వరూ ఆందోళనకు గురి కావద్దని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో యాదగిరి, పుష్ప, గొట్టిముక్కల వెంకటేశ్వర రావు, సతీష్ రెడ్డి, మల్లికార్జున యాదవ్, రాజేందర్, అస్లాం, అంజద్, గౌస్, మైఖెల్, తదితరులు పాల్గొన్నారు.

ఆలయ కమిటీ క్యాలెండర్ ఆవిష్కరణ

ఫతేనగర్, జనవరి 4(ఆంధ్రజ్యోతి): ఫతేనగర్‌లో జరిగిని మరో కార్యక్రమంలో బండి రమేష్ పాల్గొన్నారు. భ్రమరాంబికా మల్లికార్జున స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ముద్రించిన క్యాలెండర్‌ను బండి రమేష్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో మార్కెటింగ్ కమిటీ, ఆలయ కమిటీ సభ్యులు, బ్లాక్ అధ్యక్షుడు, మహిళా నేతలు, యూత్ కాంగ్రెస్ నేతలు, ఎన్ఎస్‌యూఐ, ఎస్సీ, బీసీ సెల్ నేతలు పాల్గొన్నారు.

నేతలకు శుభాకాంక్షలు



బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌ను బీఆర్ఎస్ భవనంలో శనివారం కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్

\- బాలనగర్, జనవరి 4 (ఆంధ్రజ్యోతి)




పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌ను నార్సింగ్‌లోని ఆయన నివాసంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న కూకట్‌పల్లి బీ-బ్లాక్ అధ్యక్షుడు తూము వేణు, అల్లాపూర్ డివిజన్ అధ్యక్షుడు మొయినుద్దీన్, కాంగ్రెస్ నేత సుంకన్న

\- అల్లాపూర్, జనవరి 4 (ఆంధ్రజ్యోతి)



చేవెళ్ల మాజీ ఎంపీ రంజిత్‌రెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న ఆల్విన్‌కాలనీ డివిజన్ కాంగ్రెస్ నాయకులు అనిల్‌రెడ్డి

\- హైదర్‌నగర్, జనవరి 4(ఆంధ్రజ్యోతి)



తెలంగాణ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డికి పుష్పగుచ్ఛం ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్, భాస్కర్‌రెడ్డి, ప్రదీప్‌రెడ్డి

\- హైదర్‌నగర్, జనవరి 4(ఆంధ్రజ్యోతి)



సమావేశంలో మాట్లాడుతున్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

గవర్నర్ అధ్యక్షతన 'స్పిక్ మాకే' సలహామండలి సమావేశం

హైదరాబాద్, జనవరి 4(ఆంధ్రజ్యోతి): స్పిక్ మాకే (సొసైటీ ఫర్ ది ప్రమోషన్ ఇండియన్ క్లాసికల్ మ్యూజిక్ అండ్ కల్చర్ యమాంగెస్ట్ యూత్) 10వ అంతర్జాతీయ సదస్సు నిమిత్తం.. సలహామండలి సమావేశం శనివారం రాజ్‌భవన్‌లో నిర్వహించారు. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సలహామండలి సభ్యులతో పాటు కళలు, సంస్కృతులు, విద్య, పరిపాలన రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.



సేవా కార్యక్రమాల బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, తదితరులు

మాది పీపుల్స్ ఫ్రెండ్లీ ప్రభుత్వం: డిప్యూటీ సీఎం భట్టి

రాజేంద్రనగర్, జనవరి4(ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ నగరాభివృద్ధికి పదివేల కోట్లు బడ్జెట్‌లో కేటాయించామని, రాష్ట్రంలో క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తికి కొత్త విద్యుత్ పాలసీని రాష్ట్ర ప్రభుత్వం త్వరలో తీసుకురాబోతుందని భట్టి మల్లు విక్రమార్క పేర్కొన్నారు. మాది పీపుల్స్ ఫ్రెండ్లీ ప్రభుత్వమని గుర్తు చేశారు. శనివారం నగర శివారులోని గగన్‌పహడ్‌లోని సిటాడెల్ కన్వెన్షన్‌లో జరిగిన 30వ అంతర్జాతీయ సదస్సుకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మహవీర్ సేవ కార్యక్రమాలను పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. సామాజిక పరివర్తన కోసం ఎటువంటి లాభాపేక్ష లేకుండా మహవీర్ జైన్ సంస్థ పనిచేయడం అభినందనీయమన్నారు. తెలంగాణలో ప్రజా ప్రభుత్వం కూడా మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో ప్రతి సంవత్సరం రూ.20 వేల కోట్ల వడ్డీలేని రుణాలు అందిస్తున్నామన్నారు. ఉచితంగా నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం ఏడాదికి రూ. 5వేల కోట్లు ఖర్చు చేస్తుందని తెలిపారు. ఢిల్లీలో విపరీతమైన కాలుష్యం నేపథ్యంలో.. ఆ ఇబ్బందులు నగరంలో తలెత్తకుండ క్లీన్ అండ్ గ్రీన్ సిటీగా హైదరాబాద్‌ను అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఇందులో భాగంగా కాలుష్య కారకమైన పరిశ్రమలను హైదరాబాద్ నగరం నుంచి ఔటర్ రింగు రోడ్డు బయటకు తరలిస్తున్నామని తెలిపారు.



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి

కొత్త ఏడాదిలో ఉత్సాహంగా విధులు నిర్వహించాలి

● సీపీ అవినాష్ మహంతి

హైదరాబాద్ సిటీ, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): కొత్త ఏడాదిలో అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది రెట్టించిన ఉత్సాహంతో సమర్థవంతంగా విధులు నిర్వహించి పనిచేయాలని సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి సూచించారు. గచ్చిబౌలి కమిషనరేట్‌లో శనివారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాల్గొని అధికారులు, సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. కొత్త ఏడాదిలో నిర్ణయించుకున్న లక్ష్యాలను సాధించేందుకు అందరూ కలిసి పనిచేయాలన్నారు. జాయింట్ సీపీ ట్రాఫిక్ జోయల్ డేవిస్ మాట్లాడుతూ ట్రాఫిక్ ఎక్కువగా ఉండే ఐటీ కారిడార్‌లో పరిమిత సిబ్బందితో ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తున్నామని, రోడ్ల విస్తరణతో రవాణా వ్యవస్థ కొంత మెరుగుపడుతుందన్నారు. ఈ సందర్భంగా ఆయా విభాగాల డీసీపీలు తమ పరిధిలో చేపట్టిన కార్యక్రమాల గురించి వివరించారు. కార్యక్రమంలో కమిషనరేట్ పరిధిలోని డీసీపీలు, ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలపై సర్కార్ సానుకూలం

● మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి

హైదరాబాద్,జనవరి4 (ఆంధ్రజ్యోతి): జర్నలిస్టులకు ఇళ్లు, ఇళ్ల స్థలాలు కేటాయించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా ఉందని రాష్ట్ర మీడియా అకాడమి చైర్మన్ కె.శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. జవహర్‌లాల్‌నెహ్రూ హౌజింగ్ సొసైటీ జర్నలిస్టుల స్థలాల కేటాయింపులపై సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో అర్హులైన జర్నలిస్టులకు ఇళ్లు, ఇళ్ల స్థలాలపై ఉన్నతస్థాయిలో చర్చించి నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిలు జర్నలిస్టులకు ఇళ్లు, ఇళ్ల స్థలాల కేటాయింపులో ఎలాంటి విధానాన్ని అనుసరించాలో చర్చలు జరుపుతున్నట్టు పేర్కొన్నారు. త్వరలో ప్రభుత్వం నుంచి సానుకూల నిర్ణయం వెలువడుతుందని ఆశిస్తున్నట్టు తెలిపారు. శనివారం ప్రెస్‌క్లబ్‌లో టీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో జరిగిన తెలంగాణ వీడియో జర్నలిస్ట్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు అనే వ్యత్యాసం లేకుండా అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ జారీ చేయాలని ప్రభుత్వానికి నివేదిక సమర్పించినట్టు తెలిపారు. కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరహత్‌అలీ, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి రాములు, తెలంగాణ వీడియో జర్నలిస్టుల సంఘం అధ్యక్షుడు నాగరాజు, ప్రధాన కార్యదర్శి హరీష్, యాదగిరి, శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.



నందగిరిహిల్స్ పార్కు విషయంపై ఇరుపక్షాలతో మాట్లాడుతున్న హైడ్రా కమిషనర్ రంగనాథ్

నందగిరి హిల్స్ పార్కు గురించి సమావేశం

బంజారాహిల్స్, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): నందగిరిహిల్స్ బస్తీలోని హౌజింగ్ పార్కు విషయం గురించి హైడ్రా కమిషనర్ సమావేశం నిర్వహించారు. శనివారం గురుబ్రహ్మనగర్ బుద్ధభవన్ హాల్‌లో పార్టీ నాయకులతో చర్చించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మామిడి నర్సింగరావు, బస్తీ కమిటీ సభ్యులు గోపాల్‌నాయక్, రాంచందర్, రవినాయక్, మోహన్‌నాయక్, నందగిరి సొసైటీ సభ్యులు బసవరాజ్, ఎంఎం రెడ్డి పాల్గొని అభిప్రాయాలను తెలిపారు. ఇరుపక్షాల అభిప్రాయాలు తెలుసుకుని, వారి నుంచి ధ్రువపత్రాలు తీసుకున్న అనంతరం హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఇక్కడ ఉన్న 2 ఎకరాల స్థలంలోని 272 ఇళ్లు, ఫెన్సింగ్ పార్కు ప్రాంతాలు కాపాడేందుకు నివేదిక తయారు చేసి ప్రభుత్వానికి పంపుతానని హామీ ఇచ్చారు.



కేసీఆర్‌తో బీఆర్ఎస్ నాయకులు

అందరికీ అమ్మ పుస్తకాన్ని ఆవిష్కరించిన కేసీఆర్

హైదరాబాద్, జనవరి 4(ఆంధ్రజ్యోతి): సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ జూలూరు గౌరీశంకర్ తెలంగాణ తల్లిపై రాసిన 'అందరికీ అమ్మ పుస్తకాన్ని' బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆవిష్కరించారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని పలువురు బీఆర్ఎస్ మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు శనివారం కేసీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. కేసీఆర్‌ను కలిసిన వారిలో మాజీ మంత్రులు జగదీశ్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, ఎమ్మెల్సీలు తాతామధు, ఎంసీ కోటిరెడ్డితో పాటు పలువురు జడ్పీ చైర్మన్లు ఉన్నారు.

నత్తనడకన పనులు

- నిత్యం ట్రాఫిక్ జామ్, గంటల తరబడి రోడ్లపైనే..
- ప్రధాన రహదారులపై కొనసాగుతున్న పనులు
- ఇబ్బంది పడుతున్న వాహనదారులు

మియాపూర్, జనవరి 4(ఆంధ్రజ్యోతి): చందానగర్ బీహెచ్‌ఈఎల్ చౌరస్తాలో ఏడాది కాలంగా ప్రధాన రహదారిపై అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి. రద్దీగా ఉండే ప్రధాన రహదారిపై నత్తనడకగా కొనసాగుతున్న పనులవల్ల నిత్యం ట్రాఫిక్ జామ్ అవుతోంది. వాహనాలను దారి మళ్లించడానికి కూడా ప్రత్యామ్నాయ మార్గాలు లేకపోవడంతో వాహనదారులు, కాలనీల వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదురుకొంటున్నారు.



మంజీర రోడ్డులో జరుగుతున్న రోడ్డు పనులు

ప్రధానంగా చందానగర్ బీహెచ్‌ఈఎల్ చౌరస్తాలో ఏడాది కాలం కొనసాగుతున్న ఫ్లైఓవర్ పనుల జాప్యంతో ట్రాఫిక్ జామ్ అవుతోంది. 5 నిమిషాల ప్రయాణానికి 30 నిమిషాలు పడుతోంది. ప్రధానంగా బీహెచ్‌ఈఎల్ చౌరస్తా నుంచి అశోక్‌నగర్‌కు వెళ్లే మలుపులో 20 నిమిషాలకు పైగా వాహనాలు నిలిచిపోతున్నాయి. మరోపక్క లింగంపల్లి చౌరస్తాకు, బీహెచ్‌ఈఎల్ చౌరస్తాకు మధ్య ఉన్న దూ రం కేవలం 500మీటర్లు కావడంతో రెండు వైపులా ట్రాఫిక్ సమస్య ఏర్పడుతోం ది. ఉదయం, రాత్రి వేళల్లో రోడ్ల పొడవునా వాహనాలే కనిపిస్తాయి. మరోపక్క మియాపూర్ ఆల్విన్‌చౌరస్తా బజాజ్ షోరూం నుంచి మదీనగూడ దీప్తిశ్రీనగర్ వరకు మంజీర పైపులైన్ పనులు నత్తనడకన సాగుతున్నాయి. దీంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలుగుతోంది.

ఇది 9వ నెంబర్ ముంబాయ్ జాతీయ రహదారి కావడం కూడా వాహనాల సంఖ్య ఎక్కువే ఉంటుంది. మియాపూర్ ఆల్విన్, బొల్లారం చౌరస్తాలో రోడ్డుకు నాలుగు వైపుల వాహనాలు వస్తుంటాయి. జాతీయ రహదారికి ప్రత్యామ్నాయంగా ట్రాఫిక్ సమస్యను తగ్గించేందుకు చందానగర్ హుడాకాలనీ నుంచి హఫీజ్‌పేట ఫ్లైఓవర్ వరకు చేపట్టిన రోడ్డు పనులు ఏడాది కాలంగా కొనసాగుతూనే ఉన్నాయి. ఈప్రాంతంలో కంకర, మట్టికుప్పలు, రాళ్లతో ప్రమాదకరంగా మారింది. ఈ ప్రాంతంలో ట్రాఫిక్ సమస్య జటిలంగా మారింది. వాహనాల రాకపోకలు సాగించే ప్రాంతంలో అభివృద్ధి పనులు వేగంగా చేపట్టకపోవడంతో పాటు ట్రాఫిక్ మళ్లింపు మార్గాలను చూపించాల్సిన అధికారు లు విఫలమవుతున్నారు. అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని వాహనదారులు, స్థానికులు కోరుతున్నారు.



నత్తనడక కొనసాగుతున్న బీహెచ్‌ఈఎల్ చౌరస్తాలోని ఫ్లైఓవర్

గంటల తరబడి రోడ్లపైనే



బీహెచ్‌ఈఎల్ చౌరస్తాలోని ఫ్లైఓవర్ పనులు, మంజీర రోడ్డు పనులు ఏడాది కాలంగా నత్తనడకన కొనసాగుతుండడంతో గంటల తరబడి వాహనాలు రోడ్లపై నిలిచిపోతున్నాయి. పలు చౌరస్తా కూడళ్లలో ట్రాఫిక్ మరీ ఎక్కువగా ఉంటోంది. దీంతో సకాలంలో కార్యాలయాలకు వెళ్లలేక పోతున్నాం. ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా మట్టికుప్పలు వేయడంతో పాటు ప్రత్యామ్నాయ మార్గాలు చూపాలి. అభివృద్ధి పనులు త్వరగా పూర్తిచేయాలి.

- కైలే రాజేష్, ఉపాధ్యాయుడు

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత

గచ్చిబౌలి, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు పోటీతత్వం పెంపొందించుకోవాలని, ప్రైవేట్ పాఠశాల విద్యార్థుల కంటే మెరుగైన ఫలితాలు సాధించాలని సందయ్య ట్రస్ట్ సెక్రటరీ, నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జి రవికుమార్ యాదవ్ అన్నారు. శనివారం కొండాపూర్, గచ్చిబౌలి ప్రభుత్వ పాఠశాలలో సందయ్య మెమోరియల్ ట్రస్టు, ఆర్‌కే ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ త్వరలో జరిగే పరీక్షలను దృష్టిలో పెట్టుకుని మెటీరియల్ పంపిణీ చేశామని, బాగా చదివి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, స్థానికులు ఆంజనేయులు సాగర్, ప్రసాద్‌రెడ్డి, మన్యం కొండ, పద్మ, మల్లేష్, వెంకటేష్, రేఖ, సరోజ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేస్తున్న రవికుమార్ యాదవ్

సంక్రాంతి ముగ్గుల పోటీలు

గచ్చిబౌలి, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్, కొమిరిశెట్టి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని శేరిలింగంపల్లి హుడా ట్రేడ్ సెంటర్‌లోని విభావరి అపార్ట్‌మెంట్స్, ఎంఐజీ కాలనీ మహిళమండలి కార్యాలయంలో శనివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో పెద్దసంఖ్యలో మహిళలు పాల్గొని ముగ్గులు వేశారు. న్యాయ నిర్ణేతలు టి.వరలక్ష్మి, అనూషా విజేతలను ఎంపిక చేశారు. వీరికి మాజీ కార్పొరేటర్, కొమిరిశెట్టి ఫౌండేషన్ అధ్యక్షుడు కొమిరిశెట్టి సాయిబాబా, ఫ్రెండ్స్‌వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ రామస్వామియాదవ్ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిశుభ్రత, ఆరోగ్యం, ఆలంకరణ మేళవింపే ముగ్గులన్నారు. ఈ పోటీల వల్ల మహిళలో ఉన్న సృజనాత్మకశక్తి వెలికి రావడానికి అవకాశం ఉంటుందన్నారు. నేటి తరానికి మన సంస్కృతి, సంప్రదాయాల అందించేందుకే ఈ కార్యక్రమం నిర్వహిస్తునమన్నారు. కార్యక్రమంలో మహిళ సంఘాల నాయకులు జ్యోతి, రాధారాణి, స్థానికలు బీఎన్ రెడ్డి, రాజేష్, వాణి సాంబశివరావు, శాంతకుమార్, అమ్మయ్యచౌదరి తదితరులు పాల్గొన్నారు.



విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తున్న మాజీ కార్పొరేటర్, కొమిరిశెట్టి ఫౌండేషన్ అధ్యక్షుడు కొమిరిశెట్టి సాయిబాబా, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ రామస్వామియాదవ్

ఏబీఎన్- ఆంధ్రజ్యోతి ఆధ్వర్యంలో నేడు ముత్యాల ముగ్గుల పోటీలు

● చందానగర్ పీజేఆర్ స్టేడియం

మియాపూర్, జనవరి 4(ఆంధ్రజ్యోతి): సంక్రాంతి పర్వదినం పురస్కరించుకొని ఏబీఎన్-ఆంధ్రజ్యోతి ఆధ్వర్యంలో ఆదివారం ముత్యాల ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నారు. సంక్రాతికి ముగ్గులకు ప్రత్యేక స్థానం ఉంటుంది. కాంక్రీట్ జంగిల్‌గా మారిన నగరంలో నేటి తరానికి ముగ్గుల విశిష్టతను తెలియజేసేందుకు చందానగర్‌లోని పీజేఆర్ స్టేడియంలో ఆదివారం ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పోటీలు ఉంటాయి. యువతులు, మహిళలు పాల్గొని సంక్రాంతి చుక్కల ముగ్గులు వేయాలనుకునే వారు ముగ్గు, రంగులు తదితర సామగ్రి వారే తెచ్చుకోవాలి. ముందుగా ఉదయం 9గంటల పేర్లు నమోదుచేసుకోవాల్సి ఉంటుంది. ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలకు రూ. 6 వేలు, రూ. 4 వేలు, రూ.3 వేలు నగదు బహుమతితో పాటు పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ప్రోత్సాహ బహుమతులు ఉంటాయి. మరిన్ని వివరాలకు 84988 09082, 92463 94121 సంప్రదించవచ్చు.

అశ్విత సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో 'హార్ట్‌ఫుల్ నెస్ రిలాక్సేషన్'

హైదరాబాద్ సిటీ, జనవరి 4(ఆంధ్రజ్యోతి): అశ్విత సీనియర్ సిటిజన్స్ కార్యకర్తలు ఆదిలక్ష్మి, విజయవిఠల్ ఆధ్వర్యంలో 'హార్ట్‌ఫుల్ నెస్ రిలాక్సేషన్' కార్యక్రమం మహేంద్ర అశ్విత లైఫ్‌స్పేసెస్, హఫీజ్‌పేట, కేపీహెచ్‌బీ 13వ ఫేజ్ నిర్వహిస్తునట్టు అస్కా అసోషియేషన్ అధ్యక్షుడు ఎస్.పాపారావు తెలిపారు. శ్రీరామ చంద్రమిషన్ హార్ట్‌ఫుల్ నెస్ ఇన్‌స్టిట్యూట్ వలంటీర్లతో మెడిటేషన్, నిర్మలీకరణ, అంతరంగంతో అనుసంధానం అనే అంశాలపై చర్చా కార్యక్రమాలు నిర్వహిస్తునట్టు తెలిపారు. మూడురోజుల పాటు జరిగే ఈ కార్యక్రమం శనివారం ప్రారంభం అవ్వగా సీనియర్ కార్యకర్త ముఖ్యవక్తగా ధ్యానం విధానం, శ్రీ రామ చంద్ర మిషన్ కార్యక్రమాలపై వివరించారు. ఆది, సోమవారం నిర్వహించే శిక్షణ తరగతుల్లో ఆసక్తిగల వారు పాల్గొనాలని, ధ్యాన కార్యక్రమం నిరంతర ప్రక్రియగా కొనసాగించేందుకు తీర్మానించినట్టు తెలిపారు. కార్యక్రమంలో అస్కా కార్యదర్శి పి.శ్రీనివాసుల రెడ్డి, అస్కా పూర్వ అధ్యక్షుడు ఏవీ శేషగిరిరావు పాల్గొన్నారు.




వాటర్‌వర్క్స్ అధికారులతో కలిసి సమస్యలను పరిశీలిస్తున్న కార్పొరేటర్ శ్రీనివాసరావు

సమస్యల పరిష్కారానికి కృషి

హైదర్‌నగర్, జనవరి 4(ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్ డివిజన్ సాయిప్రశాంత్‌నగర్ ఫేజ్-1, 2 కృష్ణవేణి కాలనీ, శ్రీరామ్‌నగర్ కాలనీలో నెలకొన్న సమస్యలు, తీసుకోవాల్సిన చర్యలపై వాటర్‌వర్క్స్ డీజీఎం, మేనేజర్, అధికారులతో కలిసి శనివారం కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... సాయిప్రశాంత్‌నగర్, కృష్ణవేణి కాలనీలో సస్యలను పరిశీలించామని, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకెళ్తున్నామని, సంతులిత, సమగ్రాభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రాధాన్య క్రమంలో సమస్యలు పరిష్కరిస్తామని పేర్కొన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలు తెలుసుకొని పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో వాటర్‌వర్క్స్ డీజీఎం నాగప్రియ, మేనేజర్ ప్రశాంతి, లైన్‌మెన్ సాయి, స్థానికులు పాల్గొన్నారు.

పార్కు స్థలం కబ్జా అవాస్తవం : మిత్రహిల్స్ సంఘం

హైదర్‌నగర్, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): జనవాసాల మధ్యలో ఉన్న హుడాఖాళీ స్థలంలో పిచ్చి మొక్కలు, పొదలు పెరిగిపోయి విషసర్పాలకు అవాసాలుగా మారిందని, దీంతో కాలనీవాసుల విజ్ఞప్తి మేరకు వాటిని తొలగించామని మిత్రహిల్స్ సంక్షేమసంఘం సభ్యులు తెలిపారు. హైదర్‌నగర్ మిత్రహిల్స్‌లో ఉన్న హెచ్ఎండీఏ స్థలాన్ని ఆక్రమిస్తున్నారంటూ స్థానిక బీజేపీ నాయకులు ఎంపీ విశ్వేశ్వరరెడ్డిని తప్పుదోవ పట్టించి ఆయనతో ముఖ్యమంత్రి కార్యాలయానికి ఫిర్యాదు చేయించడం భావ్యం కాదన్నారు. రెవెన్యూ రికార్డులో హెచ్ఎండీఏకు చెందిన స్థలంగా నమోదయివున్న ఖాళీ స్థలం కబ్జాకు గురవుతుందని బీజేపీ నాయకులు అసత్య ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో కాలనీ సంక్షేమసంఘం సభ్యులు కమలాకర్, శ్రీనివాసన్, సత్యనారాయణ, శివకుమార్, తిరుపతిరావు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



పార్కు స్థలం కబ్జా కాలేదని చెబుతున్న మిత్రహిల్స్ సంక్షేమసంఘం ప్రతినిధులు

వందేళ్ల ఎర్రజెండా పాట ఆడియో, వీడియో ఆవిష్కరణ

మియాపూర్, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): కొండాపూర్‌లోని సీఆర్ ఫౌండేషన్ వందేళ్ల ఎర్ర జెండా పాట ఆడియో, వీడియోలను సీపీఐ జాతీయ పూర్వ కార్యదర్శి మాజీ ఎంపీ సురవరం సుధాకర్‌రెడ్డి, సీఆర్‌ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి పల్లా వెంకటరెడ్డితో కలిసి శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో సురవరం సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ సింగర్ శ్యామల స్వీయ రచన, గానంతో వందల పాటలను పాడి ప్రజలను చైతన్యవంతం చేస్తున్నారని కొనియాడారు. పాట ఎప్పుడు జనం పక్షాన ప్రజా సమస్యలను ఎత్తిచూపుతో కొత్త ఒరవడిలో పరుగులు పెట్టించాలన్నారు. శ్యామల పార్టీ వందేళ్ల ఆవిర్భావం వేడుకల జయప్రదం కోసం ఎంతో ప్రయాసపడి పాటను రూపొందించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అంజనేయులు, మాజీ శాసనమండలి సభ్యులు చంద్రశేఖరరావు, సీఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.



సీడీని ఆవిష్కరిస్తున్న సీపీఐ జాతీయ పూర్వకార్యదర్శి, మాజీ ఎంపీ సురవరం సుధాకర్‌రెడ్డి, సీఆర్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి పల్లా వెంకట్‌రెడ్డి

నేడు ఉచిత వైద్యశిబిరం

ఖేల్‌కాలనీ, జనవరి 4(ఆంధ్రజ్యోతి): సత్యసాయి మందిరం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేసినట్టు నిర్వాహకులు తెలిపారు. ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ కె.రాములు శిబిరంలో ఉచిత సేవలు అందిస్తారని పేర్కొన్నారు. కాలనీవాసులు, కార్మికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్‌తో రాఘవేంద్ర పాంచజన్య అపార్ట్‌మెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు

కార్పొరేటర్‌ను కలిసిన 'అపార్ట్‌మెంట్' సభ్యులు

మియాపూర్, జనవరి 4(ఆంధ్రజ్యోతి): మియాపూర్ డివిజన్ రాఘవేంద్ర పాంచజన్య అపార్ట్‌మెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు బుధవారం మియాపూర్ కార్పొరేటర్ ఉప్పపాటి శ్రీకాంత్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన శుభాకాంక్షలు తెలిపారు. అందరూ కలిసి సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని సూచించారు. స్థానికంగా ఎటువంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు సూర్యప్రకాశ్, అసోసియేషన్ సభ్యులు విజయ సారథి, రవి పాల్గొన్నారు.

అనారోగ్యంతో ఉన్న బాలుడికి ఆర్థికసాయం

మియాపూర్, జనవరి 4(ఆంధ్రజ్యోతి): మియాపూర్‌కు చెందిన నాలుగేళ్ల వయస్సులో ఉన్న బాలుడు ఆటిజంతో బాధపడుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న మియాపూర్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు బీఎస్ఎన్ కిరణ్‌యాదవ్ బాలుడి చికిత్స కోసం శనివారం రూ.20వేల ఆర్థికసాయం అందజేశారు. ఆయనకు బాలుడి తల్లి దండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.



రూ. 20 వేలు ఆర్థికసాయం అందజేస్తున్న బీఎస్ఎన్ కిరణ్‌యాదవ్



చెక్కులు అందుకున్న లబ్ధిదారులతో ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్లు ఉప్పలపాటి శ్రీకాంత్, మంజులరెడ్డి

కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ

మియాపూర్, జనవరి 4(ఆంధ్రజ్యోతి): కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను పేద కుటుంబానికి చెందిన యువతులు వివాహానికి ఎంతో ఉపయోగంగా ఉంటుందని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. శనివారం మియాపూర్‌లోని తన క్యాంపు కార్యాలయంలో కార్పొరేటర్లతో కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన 203 మంది షాదిముబారక్, కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు రూ.2,03,23,548 చెక్కులు రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 203మంది లబ్ధిదారులకు చెక్కులు అందజేయడం సంతోషంగా ఉందన్నారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని, సీఎం రేవంత్‌రెడ్డి పేదల పక్షపాతి అని, పేదింటి ఆడబిడ్డలకు పెద్దన్నగా అండగా నిలుస్తున్నారని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు ఉప్పలపాటి శ్రీకాంత్, మంజులరెడ్డి, ఆర్ఐ శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ అశోక్‌గౌడ్, నాయకులు రఘునాథ్‌రెడ్డి, రాజుయాదవ్, బాలింగ్ గౌతమ్‌గౌడ్, శ్రీనివాస్‌యాదవ్, అన్వర్ షరీఫ్, ప్రసాద్, మంత్రి ప్రగడ సత్యనారాయణ, చాంద్ పాషా, ప్రతాపరెడ్డి, నరేందర్‌రెడ్డి, తిరుపతి, రజనికాంత్, పవన్, ఫక్రుద్దీన్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

టీచర్లకు సన్మానం

గచ్చిబౌలి, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా దినోత్సవంగా ప్రభుత్వం నిర్ణయించడం సంతోషంగా ఉందని సంస్కృతి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ మంగళరావు లక్ష్మణ్ అన్నారు. శనివారం కొండాపూర్‌లోని పాఠశాలలో మహిళ టీచర్లన ఆయన ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సావిత్రిబాయి గొప్ప సంఘసంస్కర్తని కొనియాడారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ఆకుల భవాని, ప్రిన్సిపాల్స్ సుబ్బలక్ష్మి, జయంతి, వైస్‌ప్రిన్సిపల్ బాలరాజ్‌తో పాటు పలువురు టీచర్లు పాల్గొన్నారు.



టీచర్లను సన్మానిస్తున్న సంస్కృతి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ మంగళరావు లక్ష్మణ్



సమావేశంలో మాట్లాడుతున్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

గవర్నర్ అధ్యక్షతన 'స్పిక్ మాకే' సలహామండలి సమావేశం

హైదరాబాద్, జనవరి 4(ఆంధ్రజ్యోతి): స్పిక్ మాకే (సొసైటీ ఫర్ ది ప్రమోషన్ ఇండియన్ క్లాసికల్ మ్యూజిక్ అండ్ కల్చర్ యమాంగెస్ట్ యూత్) 10వ అంతర్జాతీయ సదస్సు నిమిత్తం.. సలహామండలి సమావేశం శనివారం రాజ్‌భవన్‌లో నిర్వహించారు. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సలహామండలి సభ్యులతో పాటు కళలు, సంస్కృతులు, విద్య పరిపాలన రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.



సేవా కార్యక్రమాల బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, తదితరులు

మాది పీపుల్స్ ఫ్రెండ్లీ ప్రభుత్వం: డిప్యూటీ సీఎం భట్టి

రాజేంద్రనగర్, జనవరి4(ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ నగరాభివృద్ధికి పదివేల కోట్లు బడ్జెట్‌లో కేటాయించామని, రాష్ట్రంలో క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తికి కొత్త విద్యుత్ పాలసీని రాష్ట్ర ప్రభుత్వం త్వరలో తీసుకురాబోతుందని భట్టి మల్లు విక్రమార్క పేర్కొన్నారు. మాది పీపుల్స్ ఫ్రెండ్లీ ప్రభుత్వమని గుర్తు చేశారు. శనివారం నగర శివారులోని గగన్‌పహాడ్‌లోని సిటాడెల్ కన్వెన్షన్‌లో జరిగిన 30వ అంతర్జాతీయ సదస్సుకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మహవీర్ సేవ కార్యక్రమాలను పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. సామాజిక పరివర్తన కోసం ఎటువంటి లాభాపేక్ష లేకుండా మహవీర్ జైన్ సంస్థ పనిచేయడం అభినందనీయమన్నారు. తెలంగాణలో ప్రజా ప్రభుత్వం కూడా మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో ప్రతి సంవత్సరం రూ.20 వేల కోట్ల వడ్డీలేని రుణాలు అందిస్తున్నామన్నారు. ఉచితంగా నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం ఏడాదికి రూ. 5వేల కోట్లు ఖర్చు చేస్తుందని తెలిపారు. ఢిల్లీలో విపరీతమైన కాలుష్యం నేపథ్యంలో.. ఆ ఇబ్బందులు నగరంలో తలెత్తకుండ క్లీన్ అండ్ గ్రీన్ సిటీగా హైదరాబాద్‌ను అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఇందులో భాగంగా కాలుష్య కారకమైన పరిశ్రమలను హైదరాబాద్ నగరం నుంచి ఔటర్ రింగు రోడ్డు బయటకు తరలిస్తున్నామని తెలిపారు.



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి

కొత్త ఏడాదిలో ఉత్సాహంగా విధులు నిర్వహించాలి

- సీపీ అవినాష్ మహంతి

హైదరాబాద్ సిటీ, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): కొత్త ఏడాదిలో అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది రెట్టించిన ఉత్సాహంతో సమర్థవంతంగా విధులు నిర్వహించి పనిచేయాలని సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి సూచించారు. గచ్చిబౌలి కమిషనరేట్‌లో శనివారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాల్గొని అధికారులు, సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. కొత్త ఏడాదిలో నిర్ణయించుకున్న లక్ష్యాలను సాధించేందుకు అందరూ కలిసి పనిచేయాలన్నారు. జాయింట్ సీపీ ట్రాఫిక్ జోయల్ డేవిస్ మాట్లాడుతూ ట్రాఫిక్ ఎక్కువగా ఉండే ఐటీ కారిడార్‌లో పరిమిత సిబ్బందితో ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తున్నామని, రోడ్ల విస్తరణతో రవాణా వ్యవస్థ కొంత మెరుగుపడుతుందన్నారు. ఈ సందర్భంగా ఆయా విభాగాల డీసీపీలు తమ పరిధిలో చేపట్టిన కార్యక్రమాల గురించి వివరించారు. కార్యక్రమంలో కమిషనరేట్ పరిధిలోని డీసీపీలు, ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్‌లు పాల్గొన్నారు.

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలపై సర్కార్ సానుకూలం

- మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి


హైదరాబాద్,జనవరి4 (ఆంధ్రజ్యోతి): జర్నలిస్టులకు ఇళ్లు, ఇళ్ల స్థలాలు కేటాయించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా ఉందని రాష్ట్ర మీడియా అకాడమి చైర్మన్ కె.శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. జవహర్‌లాల్‌నెహ్రూ హౌజింగ్ సొసైటీ జర్నలిస్టుల స్థలాల కేటాయింపులపై సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో అర్హులైన జర్నలిస్టులకు ఇళ్లు, ఇళ్ల స్థలాలపై ఉన్నతస్థాయిలో చర్చించి నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిలు జర్నలిస్టులకు ఇళ్లు, ఇళ్ల స్థలాల కేటాయింపులో ఎలాంటి విధానాన్ని అనుసరించాలో చర్చలు జరుపుతున్నట్లు పేర్కొన్నారు. త్వరలో ప్రభుత్వం నుంచి సానుకూల నిర్ణయం వెలువడుతుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. శనివారం ప్రెస్‌క్లబ్‌లో టీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో జరిగిన తెలంగాణ వీడియో జర్నలిస్ట్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు అనే వ్యత్యాసం లేకుండా అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ జారీ చేయాలని ప్రభుత్వానికి నివేదిక సమర్పించినట్లు తెలిపారు. కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరహత్‌అలీ, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి రాములు, తెలంగాణ వీడియో జర్నలిస్టుల సంఘం అధ్యక్షుడు నాగరాజు, ప్రధాన కార్యదర్శి హరీష్, యాదగిరి, శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.



నందగిరిహిల్స్ పార్కు విషయంపై ఇరుపక్షాలతో మాట్లాడుతున్న హైడ్రా కమిషనర్ రంగనాథ్

నందగిరి హిల్స్ పార్కు గురించి సమావేశం

బంజారాహిల్స్, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): నందగిరిహిల్స్ బస్తీలోని హౌజింగ్ పార్కు విషయం గురించి హైడ్రా కమిషనర్ సమావేశం నిర్వహించారు. శనివారం గురుబ్రహ్మనగర్ బుద్ధభవన్ హాల్‌లో పార్టీ నాయకులతో చర్చించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మామిడి నర్సింగరావు, బస్తీ కమిటీ సభ్యులు గోపాల్‌నాయక్, రాంచందర్, రవినాయక్, మోహన్‌నాయక్, నందగిరి సొసైటీ సభ్యులు బసవరాజ్, ఎంఎం రెడ్డి పాల్గొని అభిప్రాయాలను తెలిపారు. ఇరుపక్షాల అభిప్రాయాలు తెలుసుకుని, వారి నుంచి ధ్రువపత్రాలు తీసుకున్న అనంతరం హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఇక్కడ ఉన్న 2 ఎకరాల స్థలంలోని 272 ఇళ్లు, ఫెన్సింగ్ పార్కు ప్రాంతాలు కాపాడేందుకు నివేదిక తయారు చేసి ప్రభుత్వానికి పంపుతానని హామీ ఇచ్చారు.



కేసీఆర్‌తో బీఆర్ఎస్ నాయకులు

అందరికీ అమ్మ పుస్తకాన్ని ఆవిష్కరించిన కేసీఆర్

హైదరాబాద్, జనవరి 4(ఆంధ్రజ్యోతి): సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ జూలూరు గౌరీశంకర్ తెలంగాణ తల్లిపై రాసిన 'అందరికీ అమ్మ పుస్తకాన్ని' బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆవిష్కరించారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని పలువురు బీఆర్ఎస్ మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు శనివారం కేసీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. కేసీఆర్‌ను కలిసిన వారిలో మాజీ మంత్రులు జగదీశ్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, ఎమ్మెల్సీలు తాతామధు, ఎంసీ కోటిరెడ్డితో పాటు పలువురు జడ్పీ చైర్మన్లు ఉన్నారు.

పారిశుధ్యం అస్తవ్యస్తం

- సుభాష్‌నగర్, ఫాక్స్‌సాగర్‌లలో పేరుకుపోయిన చెత్త
- అధికారుల నిర్లక్ష్య వైఖరి
- పెరుగుతున్న దోమల బెడద
- రోగాల బారిన పడుతున్న ప్రజలు

జీడిమెట్ల, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ సర్కిల్ సుభాష్‌నగర్ డివిజన్‌లో అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడంతో పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారింది. దీంతో కిందిస్థాయి సిబ్బంది ఆడింది ఆటగా, పాడింది పాటగా ఉంది. ప్రతిరోజు బస్తీ, కాలనీలో పారిశుధ్యం నిర్వహణ చేయాలని, సేకరించిన చెత్తను వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్లాంట్‌కు తరలించాలనే నిబంధన జీహెచ్ఎంసీలో ఉంది. దీని కోసం ప్రతి నెలా కోట్ల రూపాయల బిల్లులను రాంకీ యాజమాన్యానికి అధికారులు చెల్లిస్తున్నారు. రాంకీ యాజమాన్యం సిబ్బందిని నియమించినా ఇక్కడ పారిశుధ్యం వ్యవస్థ దారుణంగా మారింది. ప్రధానంగా సుభాష్‌నగర్ డివిజన్ పరిధిలోని సుభాష్‌నగర్, గంపలబస్తీ, రామిరెడ్డినగర్, భాగ్యలక్ష్మికాలనీ, అపురూపాకాలనీ, ఎస్ఆర్‌నాయక్‌నగర్, సాయిబాబానగర్, సూరారంకాలనీ, రాజీవ్ గృహకల్ప, దయానందనగర్, ముత్యాలబస్తీ ప్రాంతాల్లో ఎక్కడ చూసినా చెత్తా చెదారాలు కుప్పలుగా దర్శనమిస్తున్నాయి. సుభాష్‌నగర్ ప్రాంతంలోని వెంకటాద్రినగర్, ఫాక్స్‌సాగర్ కట్టకింద ఉన్న ఆలయాల సమీపంలో పెద్దఎత్తున చెత్త పేరుకుపోయింది. ఫాక్స్‌సాగర్‌లో కూడా ఇదే పరిస్థితి నెలకొంది. ఇదిలా ఉంటే కొన్ని పరిశ్రమలు చెత్తను తీసుకువచ్చి ఫాక్స్‌సాగర్‌లో డంప్ చేస్తున్నారు. అదేవిధంగా సాయిబాబానగర్, కృషికాలనీ, రామిరెడ్డినగర్ ప్రాంతాల్లో ఇళ్లమధ్యనే చెత్తకుప్పలు పేరుకుపోయి ఉన్నాయి. సూరారంకాలనీలోని పలు ప్రాంతాల్లో, రాజీవ్‌గృహకల్పలో ఇళ్లమధ్యనే చెత్త పేరుకుపోయి ఉన్నా పట్టించుకునేవారు లేరని స్థానికులు వాపోతున్నారు.



ఫాక్స్‌సాగర్ కట్టకింద ఆలయం సమీపంలో పేరుకుపోయిన చెత్తాచెదారం



రామిరెడ్డినగర్‌లో రోడ్డుకు ఇరువైపులా పేరుకుపోయిన చెత్త

అనారోగ్యం బారిన ప్రజలు

సుభాష్‌నగర్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో చెత్తాచెదారాలు పేరుకుపోవడంతో దోమలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. దీంతో దీనివల్ల స్థానికులు జ్వరాల బారిన పడుతున్నారు. దోమలు మందు కొట్టే వారూ రావడంలేదు. ప్రజావాణిలో ఫిర్యాదు చేసినా స్పందించడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. కనీసం బ్లీచింగ్ పౌడర్ కొట్టడం కూడా జీహెచ్ఎంసీ సిబ్బంది మరిచిపోయారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. తక్షణమే అధికారులు స్పందించి సుభాష్‌నగర్ డివిజన్‌లోని పలుబస్తీలు, కాలనీలలో పేరుకు పోయిన చెత్తాచెదారాలను తొలగించడానికి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు



పారిశుధ్య నిర్వహణలో నిర్లక్ష్యం వహించే అధికారులు, సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటాం. కొన్ని ప్రాంతాల్లో చెత్త సమస్య తీవ్రంగా ఉందని ఫిర్యాదులు అందుతున్నాయి. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. ఎవరైనా నిర్లక్ష్య ధోరణితో ఉంటే చర్యలు తప్పవు.

- నర్సింహ, డీసి, కుత్బుల్లాపూర్

త్వరలో మున్సిపాలిటీలకు రూ.171 కోట్లు

దుండిగల్, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): శివారు ప్రాంతాల మున్సిపాలిటీలకు గత ఐదు సంవత్సరాల నుంచి పెండింగ్‌లో ఉన్న రిజిస్ట్రేషన్ శాఖ నుంచి రావాల్సిన నిధులు త్వరలోనే విడుదల కాబోతున్నట్లు నిజాంపేట్, దుండిగల్, కొంపల్లి మున్సిపాలిటీల కమిషనర్లు, మేయర్, చైర్మన్‌లు తెలిపారు. గత రెండు రోజుల క్రితమే దుండిగల్, కొంపల్లి మున్సిపాల్టీల్లో సభ్యుల సమావేశాలు ముగిశాయి. శనివారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ సమావేశం ముగిసింది. వీటికన్నా ముందు రిజిస్ట్రేషన్ శాఖ నుంచి నిజాంపేట్ కార్పొరేషన్‌కు రూ.169కోట్లు, దుండిగల్ మున్సిపాలిటీకి రూ.70కోట్లు, కొంపల్లి మున్సిపాలిటీకి రూ.32కోట్లు, మొత్తం రూ. 171 కోట్ల నిధులు మంజూరవుతున్నట్లు ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చాయని కమిషనర్ సభ్యులకు తెలిపారు. వాస్తవంగా ఈ సర్వ సభ్య సమావేశం శనివారంతోనే చివరి సమావేశంగా భావించారు. కానీ రిజిస్ట్రేషన్ శాఖ నుంచి నిధులు విడుదల అవుతాయనే ఆలోచనతో మరో 10, 14 రోజుల్లో చివరి సమావేశాన్ని ఏర్పాటు చేయనున్నట్లు కమిషనర్లు, మేయర్లు ప్రకటించారు. ఇదే తరహాలో కొంపల్లి, దుండిగల్‌లోచివరి సమావేశం నిర్వహించనున్నట్లు తెలుస్తోంది.



పోలీసుల శ్రమదానం

జీడిమెట్ల పోలీసులు శనివారం శ్రమదానం చేశారు. సీఐ గడ్డం మల్లేష్ ఆధ్వర్యంలో సిబ్బంది పోలీస్‌స్టేషన్ ఎదురుగా ఉన్న పార్కు స్థలంలో పేరుకుపోయిన చెత్త, మట్టిని తొలగించి అందరికి ఆదర్శంగా నిలిచారు.

- జీడిమెట్ల (ఆంధ్రజ్యోతి)



కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభిస్తున్న స్థానికులు

తీరనున్న కరెంట్ కష్టాలు

గాజులరామారం, జనవరి 4 (ఆంధ్రజ్యోతి) : గాజులరామారం డివిజన్‌లోని బతుకమ్మ బండలో నూతనంగా ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్ వల్ల స్థానికులకు కరెంట్ కష్టాలు తీరనున్నాయి. గతంలో లోఓల్టేజ్, హైఓల్టేజ్ వల్ల ఇబ్బందులు పడుతున్నామని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ దృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే అధికారులను సమస్యను పరిష్కరించాలని కోరారు. దీంతో శనివారం నూతనంగా మంజూరైన ట్రాన్స్‌ఫార్మర్‌ను స్థానికులు ప్రారంభించుకున్నారు. ఈ కార్యక్రమంలో బస్తీవాసులు వెంకటేష్, మంజుల, చందన, సాయికిరణ్, కిష్టప్ప తదితరులు పాల్గొన్నారు.



కమిషనర్ సాబేర్ అలీకి వినతిపత్రం అందజేస్తున్న కార్మిక నాయకులు

సమస్యలు పరిష్కరించాలని ధర్నా

దుండిగల్, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో శనివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రగతినగర్‌లోని నిజాంపేట్ మున్సిపల్ కార్యాలయం వద్ద కమిషనర్ సాబేర్ అలీకి వినతిపత్రాన్ని అందించారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు చంద్రశేఖర్, యూనియన్ ఉపాధ్యక్షులు పెంటయ్య, మున్సిపల్ యూనియన్ నాయకులు స్వామి, సత్యనారాయణ, చెన్నయ్య, వెంకటమ్మ, మణి, బుజ్జి, పలువురు మహిళా కార్మికులు ఉన్నారు.

స్థలం కేటాయించాలని వినతి



అసోసియేషన్ సభ్యులతో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

పేట్ బషీరాబాద్, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): మేడ్చల్ మల్కాజ్‌గిరిలో పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారుల వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు జిల్లా కార్యాలయ నిర్మాణానికి స్థలాన్ని కేటాయించాలని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ను కోరారు. ఈ సందర్భంగా వారు జీడిమెట్ల డివిజన్ పేట్ బషీరాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శనివారం వినతి పత్రాన్ని అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు మాత్రమే మీరు పదవీ విరమణ పొందిన అధికారులని, మీ సేవలు సమాజానికి ఎల్లప్పుడూ అవసరమన్నారు. సభ్యులు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కమిటీ అధ్యక్షులు బీ.గోవర్ధన్, ఉపాధ్యక్షులు బీ.శ్రీధర్‌రావు, జాయింట్ సెక్రటరీలు సాంబశివ రావు, సీహెచ్.సుబ్బారావు, మెంబర్లు మాలకొండయ్య, వాజీద్ అలీఖాన్ పాల్గొన్నారు.

మరో కార్యక్రమంలో

జీడిమెట్ల, పేట్‌బషీరాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జగద్గిరిగుట్ట, కేపీహెచ్‌బీలకు చెందిన శ్రీ సోమవంశ సహస్రార్జున క్షత్రియ సంఘం 2025 నూతన క్యాలెండర్‌ను ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ కమిటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఈ సంఘం అధ్యక్షులు హన్మంతరావు, ఉపాధ్యక్షులు బీ.రఘు, ప్రధాన కార్యదర్శి మాణిక్, నాగేందర్, శివకృష్ణ, లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

మొక్కలను తెచ్చారు.. పక్కన పడేశారు!

- కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయంలో ఎండిపోయిన నర్సరీ మొక్కలు



ప్యాకింగ్ కవర్లు ఊడిపోయిన మొక్కలు

కుత్బుల్లాపూర్, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): విస్తరిస్తున్న నివాసాలతో చెట్లు లేకుండా పోతున్న ప్రస్తుత తరుణంలో ప్రభుత్వం మొక్కల పెంపకంపై ప్రత్యేక దృష్టి సారించింది. ఇందులో భాగంగా కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయం ఆవరణలో వందలాది మొక్కలను ప్రజాధనంతో కొనుగోలు చేసి పెంచేందుకు అప్పగించింది. అయితే ఆ మొక్కలను కార్యాలయం ప్రాంగణంలో నాటించడంతో పాటు, కాలనీలకు ఇవ్వాల్సి ఉంది. కానీ అధికారులు వాటిని కార్యాలయం ఆవరణలోని పార్కు స్థలంలో వేసి వదిలేశారు. వాటి ఆలనా పాలనా చూసుకునేందుకు ఒక సహాయకుడిని నియమించినా, అతడు నీళ్లుపోయడంలేదని తెలుస్తోంది. వ్యయ ప్రయాసలకోర్చి తీసుకువచ్చిన మొక్కలు నాటించకుండా అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని అక్కడికి వచ్చే వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి ఎండిన మొక్కలను తొలగించి, మిగిలిన మొక్కలను నాటించే కార్యక్రమం చేపడితే బాగుంటుందని ఉంటుందని పర్యావరణ ప్రేమికులు సూచిస్తున్నారు.

పోక్సో కేసులో నిందితుడికి శిక్ష ఖరారు

హైదర్‌నగర్, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): బాలికపై అత్యాచారం చేసిన కేసులో నిందితుడికి కూకట్‌పల్లి న్యాయస్థానం యావజ్జీవ కారాగార శిక్ష విధించింది. కేపీహెచ్‌బీ ఎస్సై శ్రీలతరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. 2016లో గుంటూరుకు చెందిన కొరపాటి వెంకటక్రాంతి రాజు(32) కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఓ మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడ్డాడు.

ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడిని అరెస్టు చేశారు. నేరం రుజువు కావడంతో ఈ కేసులో శుక్రవారం కూకట్‌పల్లి కోర్టు నిందితుడికి రూ.10వేల జరిమానా, యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ జడ్జి విక్రమ్ తీర్పునిచ్చారు.

ముగిసిన సర్వసభ్య సమావేశం

నిజాంపేట్, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 26వ సాధారణ సర్వసభ్య సమావేశం మేయర్ కొలన్ నీలారెడ్డి, కమిషనర్ సాబేర్ అలీ, డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్ యాదవ్‌ల ఆధ్వర్యంలో శనివారం జరిగింది. నిజాంపేట్ కార్పొరేషన్ 33 డివిజన్లలో పాలకవర్గం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు చేపట్టిన అభివృద్ధి, నిర్మాణదశలో, టెండర్ దశలో ఉన్న పనులు, నిధుల వివరాలపై సమావేశంలో సభ్యులు చర్చించారు. అదేవిధంగా మున్సిపల్ కార్పొరేషన్‌లో చెత్త డంపింగ్ అనేది పెద్ద సమస్య. ఇక్కడ చెత్త డంపింగ్‌కు కార్పొరేషన్ నుంచి కోట్ల రూపాయాలు వెచ్చిస్తున్నారు. కానీ సమస్య మాత్రం కొలిక్కిరావడం లేదు.


ఈ సమావేశంలో మున్సిపల్ కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు, వార్డు ఆఫీసర్లు, ఇతర అధికారులు, సభ్యులు పాల్గొన్నారు. నెలాఖరు లోపు సభ్యుల పదవీకాలం ముగుస్తున్న నేపథ్యంలో మరో సమావేశం నిర్వహించనున్నట్లు మేయర్, కమిషనర్లు తెలిపారు.

ఏబీఎన్-ఆంధ్రజ్యోతి ఆధ్వర్యంలో

నేడు ముగ్గుల పోటీలు

- కేపీహెచ్‌బీ ఏడోఫేజ్ జీహెచ్ఎంసీ గ్రౌండ్‌లో నిర్వహణ

కేపీహెచ్‌బీకాలనీ, జనవరి 4 (ఆంధ్రజ్యోతి) : ఏబీఎన్-ఆంధ్రజ్యోతి ఆధ్వర్యంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని నేడు ముగ్గుల పోటీలు నిర్వహిస్తోంది. భావితరాలకు ముగ్గులను పరిచయం చేయాలన్న ఉద్దేశంతో కేపీహెచ్‌బీ ఏడోఫేజ్ జీహెచ్ఎంసీ గ్రౌండ్‌లో ఆదివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పోటీలు ఉంటాయి. 18 సంవత్సరాల పైబడిన ఆసక్తిగల యువతులు, మహిళలు పాల్గొనవచ్చు. ముగ్గు వేయాలనుకుంటున్న వారు అందుకు కావాల్సిన ముగ్గులు, రంగులు, గొబ్బెమ్మలు తదితర సామాగ్రి వారే తెచ్చుకోవాలి. ఉదయం 9గంటల నుంచి పేర్లు నమోదు కార్యక్రమం ఉంటుంది. విజేతలకు ప్రథమ బహుమతి రూ.6వేలు, ద్వితీయ బహుమతి రూ.4వేలు, తృతీయ బహుమతి రూ.3వేల చొప్పున నగదుతో పాటు ముగ్గు వేసిన ప్రతి ఒక్కరికీ ప్రోత్సాహక బహుమతులు ఉంటాయి. మరిన్ని వివరాలకు 9985411022, 9700637537లో సంప్రదించవచ్చు.





మేయర్ నీలారెడ్డి, కమిషనర్ సాబేర్ అలీతో నూతన ఉద్యోగులు

మేయర్, కమిషనర్‌ను కలిసిన నూతన ఉద్యోగులు

నిజాంపేట్, జనవరి 4(ఆంధ్రజ్యోతి): నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌కు గ్రూప్-4 ద్వారా ఉద్యోగాలు సాధించిన 30మంది శనివారం కార్పొరేషన్ కార్యాలయంలో మేయర్ నీలారెడ్డి, కమిషనర్ సాబేర్ అలీని మర్యాదపూర్వకంగా కలిశారు. సీనియర్ అసిస్టెంట్లు, జూనియర్ అసిస్టెంట్లు, వార్డు ఆఫీసర్లుగా 30 మందిని విధుల్లోకి తీసుకున్నట్లు కమిషనర్ తెలిపారు.



కరాటేను ప్రదర్శిస్తున్న విద్యార్థులు

క్రీడలతో మానసికోల్లాసం

షాపూర్‌నగర్, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): క్రీడలతో మానసికొల్లాసంతో పాటు శారీరక దృఢత్వాన్ని పెంపొందించుకోవచ్చని సూరారం పోలీస్‌స్టేషన్ ఎస్ఐ వెంకటేష్ అన్నారు. శనివారం సూరారం డివిజన్‌లోని నార్త్‌సిటీ స్కూల్‌లో క్రీడల ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా యోగా, కరాటేల్లో విద్యార్థులు ప్రదర్శనలు ఇచ్చారు. ఈ ప్రదర్శనలు పలువురిని ఆకట్టుకొన్నాయి. కార్యక్రమంలో పర్యావరణ ప్రేమికుడు కోలా రవిందర్, పాఠశాల కరస్పాండెంట్ కోలా వెంకటేష్, అముర ఇంద్రసేనాగుప్త, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గృహిణి ఆత్మహత్య

పేట్ బషీరాబాద్, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): అనుమానాస్పద స్థితిలో ఓ మహిళ ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం చోటు చేసుకున్నది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం అమలాపురంకు చెందిన సతీష్ కుటుంబ సభ్యులతో సంవత్సరం క్రితం వలస వచ్చి, కుత్బుల్లాపూర్ భాగ్యలక్ష్మి కాలనీలో నివాసం ఉంటున్నారు. సతీష్ దొడ్ల డైరీలో ఏజెంట్‌గా పని చేస్తుండగా, భార్య పద్మ (32) ఐసీఐసీఐ బ్యాంక్‌లో లోన్ రికవరీ ఏజెంట్‌గా పని చేస్తుంది. తరచూ భార్యాభర్తల మధ్య గొడవలు జరుగుతున్న కారణంగా ఇంట్లో భర్త లేని సమయంలో ఆమె ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. దీంతో స్థానికులు పేట్ బషీరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని, తలుపులు పగల కొట్టి మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించి, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



మృతురాలు పద్మ (ఫైల్‌ఫోటో)

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

షాపూర్‌నగర్, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): ఆంధ్ర పాలీమర్స్ 11కేవీ ఫీడర్ మరమ్మతు కారణంగా ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని షాపూర్‌నగర్ ఏఈ ఈఎస్ఆర్ క్రిష్ణ తెలిపారు. ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు జీడిమెట్ల ఇండస్ట్రియల్ ఏరియాలోని ఫేజ్-5, జీడిమెట్ల ఏరియాలోని ఇంటర్ లింక్ 33కేవీ ఏపీ ఏపీ-1, ఎస్ఎస్ -3 నిర్వహణతో విద్యుత్ సరఫరాలో అంతరాయం వాటిల్లుతుందన్నారు. వినియోగదారులు అంతరాయానికి సహకరించాలని కోరారు.